అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



బాబూ రాజేంద్రప్రసాద్‌కు సీఎం రేవంత్ నివాళి

2

WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

సంపుటి - 2 సంచిక -6 శనివారం 1 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -6 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# తెలంగాణకు ఏం చేశారో చెప్పాలి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి 9 పేజీల లేఖ



**ప్రాజెక్టుపై కిషన్‌రెడ్డిని, ప్రధానిని కలిసిన విషయాన్ని గుర్తుచేసిన రేవంత్**

**మెట్రో విస్తరణకు ఐదు కారిడార్ల ప్రతిపాదలను చేశామని వివరణ**

**తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని లేఖలో పేర్కొన్న సీఎం**

హైదరాబాద్, ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త ): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి 9 పేజీల లేఖ రాశారు. 'తెలంగాణ రాష్ట్రానికి ప్రాజెక్టుల మంజూరులో కేంద్ర క్యాబినెట్ మంత్రిగా మీ బాధ్యతను గుర్తు చేయడం కోసం లేఖ' అని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రాలకు ప్రాజెక్టుల మంజూరులో సీఎం రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారన్న వ్యాఖ్యలు పూర్తి బాధ్యతారాహిత్యమని, తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రిగా తెలంగాణకు కిషన్ రెడ్డి ఏం చేశారో చెప్పాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి హైదరాబాద్ మెట్రో ఫేజ్, ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్), మూసీ పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రైలు, డ్రైపోర్ట్ ఏపీలోని బందరు సీ పోర్టుకు గ్రీన్ ఫీల్డ్ రహదారి కీలకమని అన్నారు. వాటి నిర్మాణాలకు సంబంధించి అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను పూర్తిగా పాటిస్తున్నామని తెలిపారు.



ఆయా ప్రాజెక్టుల సాధన కోసం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో పాటు మిమ్మల్ని (కిషన్ రెడ్డి) కలిసిన విషయాన్ని గుర్తు చేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.**మిగతాది 2లో...**

## మామునూరు ఎయిర్ పోర్టు అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్



**వరంగల్ సమీపంలోని మామునూరు వద్ద ఎయిర్ పోర్టు**


**ఎయిర్ పోర్ట్స్ అథారిటీకి అనుమతి లేఖ ఇచ్చిన కేంద్రం**

**ఎన్వోసీకి ఆమోద ముద్ర వేసిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**

హైదరాబాద్,ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త ): వరంగల్ సమీపంలోని మామునూరు ఎయిర్ పోర్టుకు మహర్దశ పట్టింది. ఈ విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం పచ్చ జెండా ఊపింది. ఎయిర్ పోర్ట్ అభివృద్ధి, కార్యకలాపాలకు కేంద్ర పౌర విమానయాన శాఖ అనుమతి ఇచ్చింది. **మిగతాది 2లో...**

## 2న నగరంలో ఉపరాష్ట్రపతి పర్యటన

భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష



2లో.

## 6న తెలంగాణ కేబినేట్ భేటీ

పలు కీలక అంశాలపై చర్చ



2లో.



## దేశరక్షణలో హైదరాబాద్ కీలకం

దేశ ప్రగతి, రక్షణకు నూతన ఆవిష్కరణలు అవసరం

గచ్చిబౌలిలో నేషనల్ సైన్స్‌డే ఎగ్జిబిషన్‌ను

ప్రారంభించిన కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో.

## స్వయం ఉపాధికి రూ.6వేలకోట్లు

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**




హైదరాబాద్ : రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి క ల్పించేందుకు ప్రభుత్వం అమలుచేస్తున్న అ నేక పథకాలకు బ్యాంకర్లు తమ వంతు స హకారం అందించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కోరారు. శుక్రవారం రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశానికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రా వుతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకర్లనుద్దేశించి మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మై నారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రా ధాన్యత ఇచ్చి లక్షలాది మంది నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లుతుందని, బ్యాంకుల ద్వారా సుమారు రూ.6 వేల కోట్ల రుణాలు కల్పించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. అనేక పథకాల కింద లబ్దిదారులకు సబ్సిడీ లు, మార్జిన్ మనీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభు త్వం సిద్ధంగా ఉందని చెప్పారు.సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమాలను ఒక పండుగలాగా నిర్వహించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మార్చి 2వతేదీన వనపర్తిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంక్షే మ పథకాలను ప్రారంభించనున్నట్లు ఆ య న వెల్లడించారు

## ఎస్ఎల్‌బిసి ఘటన విషాదాంతం..

### మృతదేహాల గుర్తింపు!



నాగర్‌కర్నూల్:ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త ): శ్రీశైలం లిఫ్ట్ బకింగ్ కెనాల్ (ఎస్ఎల్‌బిసి) ప్రమాదంలో చిక్కుకుపోయిన వారి కథ విషాదాంతం అయింది. ఏడో రోజు చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతదేహాలను అధికారులు గుర్తించారు. మృతుల్లో ఆరుగురు కార్మికులు ఉండగా.. ఇద్దరు ఇంజినీర్లు ఉన్నారు. గత శనివారం ఎస్ఎస్‌బిసిలో ప్రమాదం జరిగి ఎనిమిది మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. అప్పటి నుంచి అధికారులు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ధ్వంసమైన టిబిఎం మిషిన్‌ను దక్షిణ మధ్య రైల్వే నిపుణులు గ్యాస్ కట్టర్ సహాయంతో తొలగించారు.ఇక కార్మికుల జాడ కనిపెట్టేందుకు 'గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్(జిపిఆర్)'ను అధికారులు సొరంగంలోకి ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో మూడు మీటర్ల లోతులో మృతదేహాలను గుర్తించారు. ఇప్పటివరకూ ఐదుగురి మృతదేహాలను గుర్తించిన అధికారులు మరో ముగ్గురి కోసం గాలిస్తున్నారు. ఈ మృతదేహాలను వెలికి తీసేందుకు సమయం పడుతుందని సమాచారం.

## రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన : కేటీఆర్



## భేదాభిప్రాయాలు ఉంటే పార్టీలోనే చెప్పాలి



**కష్టపడిన వారికి తప్పకుండా పదవులు**

**మండలాలు,నియోజకవర్గాలవారీగా ఫీడ్‌బ్యాక్‌తీసుకుంటాం**

**మార్చి 10లోపుఇన్‌చార్జి మంత్రులు నివేదికలు ఇవ్వాలి**

**టిపిసిసి విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్ : ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త ): పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీ కోసం కష్టపడలేని ఎంతటి నేతనైనా పక్కన పెడతామని సిఎం రేవంత్ రెడ్డి పే ర్కొన్నారు. పైరవీల ద్వారా ప దవులు రావని ప్రోగ్రెస్ చూసి పదవులు వస్తాయని సిఎం అ న్నారు. పని చేసిన వారి జాబితాను కొత్త ఇన్‌ఛార్జీ సిద్ధం చేస్తారని ఆయన తెలిపారు. గాంధీ భవన్‌లో జరిగిన టిపిసిసి విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ కొత్త ఇన్‌ఛార్జీ మీనాక్షి నటరాజన్‌తో పాటు సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కొందరికి పదవులు రాలేదని సిఎం తెలిపారు. మొదటి విడతలో కార్పొరేషన్ చైర్మన్‌లకు రెండేళ్లు అవకాశం ఇచ్చామని, పని తీరు సరిగ్గా లేని వారిని కొనసాగించామని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పనితీరు బాగాలేని వారిని ఇప్పుడు ఏమీ అననని,**మిగతాది 2లో...**

# మామునూరు ఎయిర్ పోర్టు అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

**(మొదటి పేజీ తరువాయి)**ఈ మేరకు ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు కేంద్రం అనుమతి లేఖ ఇచ్చింది. మామునూరు ఎయిర్ పోర్టు... హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు 150 కిలోమీటర్ల పరిధిలోనే ఉంది. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ ఎయిర్ పోర్టు ఇచ్చిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్వోసీ)కి కూడా కేంద్రం ఆమోద ముద్ర వేసింది. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తాజా అనుమతులు మంజూరు చేశారు. కాగా, శంషాబాద్ ఎయిర్ పోర్టుకు 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం ఉండరాదని గతంలో జీఎంఆర్ గ్రూప్ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందంపై జీఎంఆర్ గ్రూప్ ప్రతినిధులతో తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చర్చలు జరిపారు. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి, రామ్ మోహన్ నాయుడు చొరవతో జీఎంఆర్ గ్రూప్ మామునూరు ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అంగీకరించింది. ఈ క్రమంలో, మామునూరు ఎయిర్ పోర్టు పనులకు అనుమతి ఇచ్చింది. విమానాశ్రయ పనులు త్వరగా చేపట్టాలని ఎయిర్ పోర్ట్స్ అథారిటీకి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆదేశించారు.

# 6న తెలంగాణ కేబినేట్ భేటీ

### పలు కీలక అంశాలపై చర్చ

హైదరాబాద్, ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త ): రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మార్చి 6వ తేదీన నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో రెండో దఫా కులగణన నిర్వహించిన నేపథ్యంలో వాటికి సంబంధించిన గణాంకాలపై కేబినెట్ చర్చించనుంది. అలాగే బిసిలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు మార్చిలో ప్రత్యేకంగా అసెంబ్లీని సమావేశపరుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఈ అంశాలపై కూడా మంత్రి మండలి చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అలాగే రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ కారణంగా పలు జిల్లాల్లో ఈ విషయంలో తర్జనభర్జన జరుగుతోంది. మార్చి 3వ తేదీతో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియనుంది. దీంతో కొత్త రేషన్ కార్డుల పంపిణీపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉందని సమాచారం. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు అంశాలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్లుగా తెలిసింది.

## బాబూ రాజేంద్రప్రసాద్‌కు సిఎం రేవంత్ నివాళి



హైదరాబాద్, ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త )::పముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ వర్ధంతి సందర్భంగా జాతి ఆయనకు నివాళి అర్పించింది. రాజ్యాంగపరిషత్ ఛైర్మన్‌గా, స్వతంత్ర భారత తొలి రాష్ట్రపతిగా ఆయన జాతికి సేవ చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఆబూ సేవలను స్మరించుకున్నారు.

------

# 2న నగరంలో ఉపరాష్ట్రపతి పర్యటన

### భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష



హైదరాబాద్, ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త ):మార్చి 2వ తేదీన రాష్ట్రంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా తగిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో శుక్రవారం సచివాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆమె సూచించారు. కాగా ఉపరాష్ట్రపతి హైదరాబాద్ లోని ఐఐటిని సందర్శించి అక్కడి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో ముచ్చటిస్తారని సిఎస్ తెలియజేశారు. అనంతరం నగరంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కూడా పాల్గొని అదే రోజు తిరిగి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సి.ఎస్ సూచించారు. ఆర్ అండ్ బి శాఖ, పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వైద్యారోగ్య శాఖకు అర్హులైన వైద్యులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు. ఈ సమావేశంలో హోం స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఎస్ హరీష్, హైదరాబాద్, సంగారెడ్డి కలెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.

# ఐఎఎస్ శివశంకర్‌కు ఎపిలోనే పోస్టింగ్

### ఆదేశాలు జారీ చేసిన క్యాట్



హైదరాబాద్,ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త ): ఐఏఎస్ అధికారి ఎల్.శివశంకర్ భారీ ఊరట కలిగింది. ఆయన్ను ఏపీకి కేటాయించాలంటూ తాజాగా క్యాట్ ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు, శివశంకర్ ను నాలుగు వారాల్లోగా ఏపీ క్యాడర్‌కు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలంటూ డీవోపీటీని ఆదేశించింది. విభజన సమయంలో తనను తెలంగాణకు కేటాయించడం పట్ల ఐఏఎస్ అధికారి ఎల్.శివశంకర్ న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్నాళ్ల కిందట ఐఏఎస్ అధికారి శివశంకర్ సీఎం చంద్రబాబును కలిశారు. తన సొంత రాష్ట్రం ఏపీ అని, కానీ పోస్టింగ్ సమయంలో తాత్కాలిక చిరునామా కింద హైదరాబాద్ అని పేర్కొన్నానని చంద్రబాబుకు వివరించారు. స్థానికతను పరిగణనలోకి తీసుకుని తనను ఏపీలో కొనసాగేలా చూడాలని కోరారు. శివశంకర్ విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన చంద్రబాబు కేంద్రంతో మాట్లాడారు. ఈ క్రమంలోనే, శివశంకర్ ను ఏపీకి కేటాయించేలా చర్యలు తీసుకోవాలంటూ క్యాట్ తాజాగా డీవోపీటీకి ఆదేశాలు జారీ చేసింది.

# దేశరక్షణలో హైదరాబాద్ కీలకం

**దేశ ప్రగతి, రక్షణకు నూతన ఆవిష్కరణలు అవసరం**

**గచ్చిబౌలిలో నేషనల్ సైన్స్‌డే ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్, ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త ): దేశాన్ని రక్షించడంలో హైదరాబాద్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. డీఆర్‌డీవో, డిఫెన్స్, ఏరోస్పేస్ ఉత్పత్తులకు చెందిన 200 స్టాల్స్ ప్రదర్శించారు. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో భారత సామర్థ్యాలను ప్రదర్శించేలా స్టాల్స్ ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ జరగనుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉందని చెప్పారు. బీడీఎల్, డీఆర్డీఓ, మిదానీ, హెచ్ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయన్నారు. లక్షలాది మంది విద్యార్థులకు దేశభక్తి , దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతి ఏటా లక్షకుపైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళ్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వారిలో దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్థవంతమైన ఇంజినీర్లు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారుచేయడం మరింత ముఖ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత కూడా హైదరాబాద్‌లో బీడీఎల్, హెచ్ఎఎల్, మిదాని, డీఆర్‌డీఓ వంటి అనేక సంస్థలు దేశ రక్షణ కోసం ఉత్పత్తి రంగంలో విశేషంగా పని చేస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గతంలో మీతో చర్చించినట్లుగా హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రీయల్ కారిడార్‌గా ప్రకటించాలని.. తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయని అన్నారు. రాకెట్ తయారీ సహా ఆకాశ మార్గం (స్కై రూట్) వంటి స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతాయని.. అందుకోసం కేంద్ర ప్రభుత్వ సహకారం, మద్దతు అవసరమని తెలిపారు. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు తాము ప్రయత్నిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన : కేటీఆర్



హైదరాబాద్, ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త ):రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారిందని, ఏరంగం సంతోషంగా లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాపాలన పరాకాష్టకు చేరిందని అన్నారు. విషాదంలోనూ మంత్రులు వినోదం పొందుతున్నారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. హెలికాప్టర్ యాత్రలు చేస్తూ.. చేపకూర విందులతో ఎంజాయ్ చేస్తున్నారంటూ కాంగ్రెస్ మంత్రులపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. హాస్టల్ విద్యార్థులకు మాత్రం అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. "అన్నం వండలేదు గుడిలో తినండి" అని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది విద్యార్థులకు ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. కొండనాగులలోని ఎస్టీ బాలుర హాస్టల్‌లో శివరాత్రి పండుగ రోజు 380 మందికి గాను 200 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే మధ్యాహ్న భోజనం గుదిబండ శివాలయంలో చేసే అన్నదానానికి వెళ్ళి తినాలని, రాత్రి భోజనం కోసం వీరం రామాజిపల్లిలోని గంగమ్మ దేవాలయంలో అన్నదానానికి వెళ్లి తినమని విద్యార్థులకు చెప్పి హాస్టల్ సిబ్బంది వంట చేయడం మానేశారని కేటీఆర్ తెలిపారు. భోజనం కోసం అంత దూరం నడిచి వెళ్ళే ఓపిక లేక విద్యార్థులు పస్తులు ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. పండగ పూట విద్యార్థులకు కనీసం భోజనం పెట్టకుండా, అన్ని కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ళి తినమని చెప్పడం ఏంటి అని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పండగపూట విద్యార్థులను పస్తులుంచడమే ప్రజాపాలనా అని కేటీఆర్ ప్రశ్నించారు.

# తెలంగాణకు ఏం చేశారో చెప్పాలి

**(మొదటి పేజీ తరువాయి)**

మెట్రో ఫేజ్ -1 69 కి.మీ. నిర్మాణాన్ని ఉమ్మడి రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మెట్రో రాకతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని, గత పదేళ్లలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 ప్రాజెక్ట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, సీఎంగా తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత హైదరాబాద్ మెట్రో ఫేజ్-11 ప్రాజెక్టుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించామని తెలిపారు. మెట్రో సేవలను విస్తరించడమే లక్ష్యంగా అయిదు కారిడార్లను ప్రతిపాదించామన్నారు. నాగోల్-రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 3.2.), ఎంజీబీఎస్- చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్ చెరు (13.4 కి.మీ.), ఎల్బీనగర్- హయత్ నగర్ (7.1 కి.మీ.). ఈ ఐదు కారిడార్ల నిర్మాణానికి రూ. 24,269 కోట్లతో ప్రతిపాదనలు ఆమోదించాలని నాటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీకి (2024, జనవరి 4వ తేదీ) వినతిపత్రం అందజేశామని చెప్పారు. 2024, అక్టోబరు ఏడో తేదీన ప్రస్తుత కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్కు ప్రతిపాదనలు అందజేశామని తెలిపారు. 2024, నవంబరు నాలుగో తేదీన రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖకు మెట్రో ఫేజ్- 11 డిటైయిల్డ్ రిపోర్ట్ సమర్పించామని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 2024, డిసెంబరు 12వ తేదీన ఢిల్లీలో తాను మీతో (కిషన్ రెడ్డి) సమావేశమై హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాల లేఖను అందజేశానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసినప్పుడు 2025, ఫిబ్రవరి 26వ తేదీన ఇదే అంశంపై లేఖ అందజేశానన్నారు. మెట్రో ఫేజ్-కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టాలని అన్ని లేఖల్లో స్పష్టంగా వివరించినట్లు ఆయన తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు సహకరించాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను 2024, జులై 22న కలిసి వివరాలతో కూడిన లేఖను అందజేశామన్నారు. మీతో (కిషన్ రెడ్డి) సమావేశమైన రోజు మూసీ పునరుజ్జీవన ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు సమగ్ర వివరాలతో లేఖను అందజేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నెల 21వ తేదీన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ అధికారుల బృందం మిమ్మల్ని కలిసి మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరించారన్నారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మూసీ పునరుజ్జీవంపై లేఖను అందజేశానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ప్రపంచ బ్యాంకు కీలక సూచనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త ): 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. భారత్ అధిక ఆదాయ దేశంగా మారాలంటే 7.8 శాతం వృద్ధి రేటు సాధించాలని ప్రపంచ బ్యాంకు తాజాగా విడుదల చేసిన 'ఇండియా కంట్రీ మెమోరాండం' నివేదికలో పేర్కొంది. భారత్ వృద్ధి రేటు 7.8 శాతం చేరుకోవాలంటే దేశీయ స్థూల జాతీయ ఆదాయం ప్రస్తుతం ఉన్న దాంతో పోలిస్తే సుమారు ఎనిమిది రెట్లు పెరగాలని తెలిపింది. ఆర్థిక రంగంతో పాటు భూ, కార్మిక రంగంలో సంస్కరణలు అవసరమని అభిప్రాయపడింది. ఇందుకోసం ప్రస్తుత కార్యక్రమాలు కొనసాగించడంతో పాటు నూతన సంస్కరణలను విస్తరించాలని పేర్కొంది. భారత్ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే సగటు వృద్ధి రేటు 7.8 శాతంగా ఉండాలని పేర్కొంది. వేగవంతమైన సంస్కరణల ద్వారానే ఇది సాధ్యమవుతుందని తెలిపింది. 2000-2024 మధ్య కాలంలో భారత్ వృద్ధి రేటు సగటున 6.3 శాతంగా ఉందని వెల్లడించింది. గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారడానికి ఇటీవలి కాలంలో భారత్ అనేక నిర్మాణాత్మక సంస్కరణలను చేపట్టిందని తెలిపింది. వీటిలో భాగంగానే మౌలిక సదుపాయాల కల్పన, మానవ మూలధనాన్ని మెరుగుపరచడం, స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడం వంటి సంస్కరణలు చేపట్టిందని వెల్లడించింది.

# స్వయం ఉపాధికి రూ.6వేలకోట్లు

**(మొదటి పేజీ తరువాయి)**

. సమాజం లో సగభాగంగా ఉన్న మహిళలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెట్టుబడులకు బ్యాంకర్లు స హకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రా ష్ట్రంలో నైపుణ్యం కలిగిన ఉద్యోగులు,నాణ్యమైన నిరంతరాయ విద్యుత్తు, శాంతిభద్రతలు మంచి వాతావరణం కల్పిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ కృషి ఫలితంగా దావోస్ లో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలిగామన్నారు.రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా సమాంతరంగా పయనించాల్సిన అవసరా ఉందని, అందుకు అనుగుణంగా బ్యాంకర్ల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసి రూ.52వేల కోట్లు కేటాయించామని, మూడు నెలల వ్యవధిలోనే రైతు రుణమాఫీ కింద సుమారు రూ.21 వేల కోట్లు రైతుల ఖాతాలో జమచేసి రికార్డు సృష్టించినట్లు తెలిపారు. రైతు భరోసా కింద ఇప్పటికే రూ.11,500 కోట్లు, రైతు బీమా కింద రూ.1,500 కోట్లు, రైతులకు ఉచిత విద్యుత్తు పథకం సబ్సిడీ మొత్తం రూ.11 వేల కోట్లు, సన్నధాన్యం బోనస్ గా రూ.1,800 కోట్లు చెల్లించినట్లు భట్టి వివరించారు.

# భేదాభిప్రాయాలు ఉంటే పార్టీలోనే చెప్పాలి

**(మొదటి పేజీ తరువాయి)**


రెన్యువల్ కోసం వచ్చినప్పుడు చెబుతానని ముఖ్యమంత్రి తెలిపారు. పదవి వచ్చింది కదా అని కూర్చున్న వాళ్లకు ఇక కొనసాగింపు ఉండదని సిఎం రేవంత్ తేల్చి చెప్పారు. మార్చి 10వ తేదీ లోపు ఇన్‌ఛార్జీ మంత్రులు జిల్లాలకు వెళ్లి నివేదిక అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దేవాదాయ కమిటీలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని సిఎం తెలిపారు. ఆ ఖాళీల భర్తీకి సంబంధించిన జాబితాను సిద్ధం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అందరికీ పదవులు ఇచ్చేద్దామని, అలాగే, పదవులు వచ్చిన వారు పదవి వచ్చింది తాను ఎందుకు పని చేయడం అనుకుంటున్నారని, పదవి రాని వారు, పదవి రాలేదు కదా తాము ఎందుకు పని చేయడం అని అనుకుంటున్నారని సిఎం రేవంత్ తెలిపారు. మంచిని మైక్‌లో చెప్పాలని, ఏదైనా సమస్య అంటే చెవిలో చెప్పాలని సిఎం రేవంత్ సూచించారు. గుజరాత్ మోడల్ సక్సెస్ మోడల్ కాదని, ప్రధాని మోడీ ప్రమోట్ చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ట్యాక్స్ కలెక్షన్‌లో తెలంగాణ టాప్‌అని, ఆరో ప్లేస్‌లో గుజరాత్ ఉందని సిఎం తెలిపారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

# సుప్రీంకోర్టు మాజీ జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ దంపతులు

**- ఘనంగా స్వాగతించిన ఆలయ నిర్వహకులు - దేవాలయ విశిష్టత వివరించిన ప్రధాన అర్చకులు శేషు**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళీ దేవస్థానాన్ని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, ప్రస్తుత చైర్మన్, లోక్పాల్ ఆఫ్ ఇండియా, చైర్మన్, కమీషన్ ఆఫ్ ఎంక్వైరీ ఆన్ కాళేశ్వరం ప్రాజెక్టు జస్టిస్ పినాకీ చంద్ర ఘోష్ సతీ సమేతంగా శుక్రవారం ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఈఓ శేషుభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, వేదస్వస్తి, మంగళవాద్యాలతో వారికి ఘన స్వాగతం పలికారు. ఆదిశంకరాచ్యులను, వల్లభ గణపతిని దర్శించిన, అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం దేవాలయ మహామండపంలో ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో వేదపండితులు, అర్చకులు, వేదవిద్యార్థులు,



మహదాశీర్వచనం నిర్వహించి, అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి, అమ్మవారి చిత్రపటం బహూకరించి, తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్.డి.ఓ నారాయణరావు, ఇరిగేషన్ శాఖ ఎస్.ఈ., డి.ఈ., ఏ.ఈలు, హనుమకొండ తహశీల్దార్, మట్వాడ సి.ఐ గోపి తదితరులు ఉన్నారు.





## యువ సేవాసమితి ఆధ్వర్యంలో పరీక్షఫ్యాడ్ లు పంపిణి



**సత్తుపల్లి/ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త):** యువ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ బండి శోభనాంచలం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుక్రవారం పరీక్ష ఫ్యాడ్ లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ యువ సేవా సమితి వ్యవస్థాపకులు జొన్నగట్ల రాజు అధ్యక్షతన దాతల సహకారంతో 2000 మంది విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు అందజెశామన్నారు. అతి చిన్న వయసులో సేవా కార్యక్రమాలు చేయడానికి సంతోషం మన్నారు.సేవ చేయాలని మనోధైర్యంతో ముందుకు సాగుతున్న ఈ యువ సేవ సమితికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేయాలని కోరుతున్నాను జరగబోయే ఎగ్జామ్స్ విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,సొసైటీ చైర్మన్ చల్లగుల్ల కృష్ణయ్య ,ఖమ్మం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్,కాంగ్రెస్ నాయుకులు మానుకోట ప్రసాద్,యువ సేవ సమితి ఇంచార్జ్ తన్నీరు మురళి,యువ సేవా సమితి సభ్యులు అభిలాష్,సిమ్యూల్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**- కళాశాల ప్రిన్సిపాల్ సరిత**





**రాయపర్తి/ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సరిత అన్నారు. శుక్రవారం సైన్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల/కళశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులు తయారుచేసిన లైవ్ ఆర్గాన్, సోలార్ ఏనర్జీ,వాటర్ ట్యాంక్ అలారం, సెక్యూరిటీ అలారం, అగ్నిపర్వత నమూనా లతోపాటు పలు రకాల నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు.వాటి పనితీరు, ప్రాధాన్యతను ఉపాధ్యాయులకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ సరిత మాట్లాడుతూ మారుతున్న సమాజంలో విద్యార్థులు చదువుతోపాటు శాస్త్ర,సాంకేతిక విజ్ఞానాన్ని నేర్చుకోవాలని, పోటీ ప్రపంచంలో విద్యార్థులు నూతన ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. భారతదేశానికి సివి రామన్ చేసిన సేవలు మరువలేనివని, గొప్ప శాస్త్రవేత్తల అడుగుజాడల్లో ముందుకు వెళ్లాలని విద్యార్థులను సూచించారు.అనంతరం విద్యార్థులు సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేసేలా వివిధ రకాల నృత్య ప్రదర్శనలు,పాటలను పాడి విద్యార్థులు ఘనంగా సైన్స్ డే దినోత్సవాన్ని జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లీలా,రమ్యసుధ,కల్పన,కలమ్మా, తదితరులు పాల్గొన్నారు.ం

## దాతృత్వం చాటుకున్న ఎన్ఆర్ఐలు.

**-పేద కుటుంబానికి ఆర్థిక సాయం**



8186806841
praveen reddy



**గణపురం/ఫిబ్రవరి28(జర్నలిస్ట్ వార్త):** రోడ్డు ప్రమాదానికి గురైన పేద కుటుంబానికి చెందిన వారికి ఆర్థికంగా ఆదుకొని తమ దాతృత హృదయాన్ని చాటుకున్నారు ఎన్ఆర్ఐలు శుక్రవారం గణపురం మండలం కర్కపల్లి మాజీ సర్పంచ్ పెంచాల సౌమ్య రవీందర్ దంపతుల కుమారుడు చరణ్ రాజ్,కుమార్తె తేజ్ ఎన్నారైలు,సొంత గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురైన డాకూరి కృష్ణారెడ్డి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలు కాగా వైద్య ఖర్చులకు ఐదు లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలపగా ఎన్ఆర్ఐలు కృష్ణారెడ్డి కుటుంబానికి రూ50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ ఆర్థిక సాయం ఎన్నారైలు తల్లిదండ్రులైన పెంచాల రవీందర్ సౌమ్యలు కృష్ణారెడ్డి కుటుంబానికి అందించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం

**- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్**

**తల్లాడ/ఫిబ్రవరి28 (జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ అన్నారు.శుక్రవారం తల్లాడ మండలం ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో చంద్రమౌళి పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఎంపీడీవో చంద్రమౌళి కి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కటికి కిరణ్ కుమార్ మండల కాంగ్రెస్ నాయకులు గోపయ్య గౌడ్, జోసెఫ్ గుజ్జర్లపూడి చింటూ పొన్నం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.




## పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**-హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**



హనుమకొండ జిల్లా/ఫిబ్రవరి28(జర్నలిస్ట్ వార్త): మార్చి 21 నుండి ప్రారంభమవుతున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లను చేస్తున్నట్లు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో మొత్తం 12010 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయనున్నారని అన్నారు. ఇందుకుగాను 67 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 తేదీ వరకూ ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకూ పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షల నిర్వహణకు 67మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 67మంది డిపార్ట్మెంట్ అధికారులు, 67 మంది సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో 6339 మంది బాలురు, 5671 మంది బాలికలు మొత్తం 12010 విద్యార్థినీ,విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని విభాగాల శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు, ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చేస్తున్న నిర్వహణ ఏర్పాట్లను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఎల్పీఓ గంగాభవాని, పోస్టల్ అధికారి పాపాజీ, ఆర్టీసీ ఆర్ఎం ధరమ్ సింగ్, ఏటీవో అన్వర్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి గంగారెడ్డి, ఎంవిఐ వేణుగోపాల్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాలఏర్పాట్లు వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**



భూపాలపల్లి/ఫిబ్రవరి28(జర్నలిసస్ట్ వార్త): సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు వేగవంతం చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మఅన్నారు.శుక్రవారం సరస్వతి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లుపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్, దేవాదాయ, విద్యుత్ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ 4, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ విభాగం 7, మిషన్ భగీరథ 15, దేవస్థానం ఇంజినీరింగ్ విభాగం 28, విద్యుత్ 11 మొత్తం 65 పనులు పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. త్వరలో ఎన్నికల కోడ్ ముగియనున్నందున పనులు సత్వరమే చేపట్టేలా అన్ని శాఖల అధికారులు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో జరిగే సరస్వతి పుష్కరాలు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉన్నందున, అన్ని ఏర్పాట్లు ఏప్రిల్ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పుష్కరాల కోసం చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై దిశానిర్దేశం చేశారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు క్రమబద్ధంగా పూర్తి చేయాలి అన్నారు. ముఖ్యంగా స్నానఘట్టాలు, రహదారులు, తాగునీటి సరఫరా, శానిటేషన్, విద్యుత్, భద్రత, పార్కింగ్ వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పుష్కరాల నిర్వహణను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లుపై ఆయా శాఖల అధికారులు నిరాటంకంగా పర్యవేక్షణ చేయాలని, పనుల ప్రగతిపై ఎప్పటికప్పుడు సమగ్ర నివేదిక అందచేయాలని అధికారులకు సూచించారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, పిఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ నిర్మల, విద్యుత్ శాఖ డీఈ పాపిరెడ్డి, దేవాదాయ శాఖ డిఈ, దేవస్థానం కార్య నిర్వహణ అధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా కుటుంబానికి న్యాయం చేయాలి

**-మానవ హక్కుల సంఘం ముందు చెప్పిన మాజీ కౌన్సిలర్ సరళ**



భూపాలపల్లి/ఫిబ్రవరి28(జర్నలిస్ట్ వార్త): నా భర్త నాగవల్లి రాజలింగమూర్తి హత్య కేసును కావాలనే తప్పుదోవ పట్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా కుటుంబానికి న్యాయం చేయాలని,మానవ హక్కుల సంఘం ముందు మాజీ కౌన్సిలర్ నాగవల్లి సరళ పేర్కొన్నారు.శుక్రవారం రాష్ట్రం మానవ హక్కుల రాష్ట్ర కన్వీనర్ నారాయణ రావు బృందం పాల్గొని రాజలింగం మూర్తి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం హత్య జరిగిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సరళ మాట్లాడుతూ నా భర్త రాజలింగమూర్తి ప్రభుత్వ ప్రైవేటు భూముల కాపాడేందుకు ఎంతో కష్టపడ్డాడని ఆక్రమంలో గత ఏడాది కాలేశ్వరం జరిగిన అవినీతిపై కోర్టులో కేసు వేయడం జరిగిందని అన్నారు. అప్పటినుండి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర జ్యోతి వెంకటరమణారెడ్డి దంపతులతో పాటు మాజీ కౌన్సిలర్ కొత్త హరిబాబులు కుట్ర పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ప్రాజెక్టు కేసు విచారణకు వచ్చే రోజున ముందు పక్క ప్లాన్ తో మాజీ సీఎం కేసీఆర్ తో పాటు హరీష్ రావు కేటీఆర్ గండ్ర వెంకటరమణ దంపతులు పక్క ప్లాన్ తో పథకం ప్రకారం హత్య చేయించారని ఆరోపించారు. అంతేకాక హత్య జరిగే ముందు రోజు భూపాలపల్లి డీఎస్పీసంపత్ రావు కావాలని పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి పిలిపించి మాట్లాడడం జరిగిందని, ఈ హత్య కేసులో భూపాలపల్లి పోలీసుల పాత్ర కూడా ఉందని అనుమానాలు ఉన్నాయని అన్నారు. హత్య జరిగిన రోజు మెయిన్ రోడ్డుకు అతి దగ్గర సమీపంలో అతి దారుణంగా హత్య జరగగా ఆ వెంటనే పోలీసులు వాడిని వంద పడకల ఆసుపత్రికి హుటాహుటిన తరలించడం వెనుక ఆంతర్యం ఏమిటని అన్నారు, నేను హత్య కేసులో చేర్చిన మాజీ ఎమ్మెల్యే దంపతులు హరీష్ రావు కేటీఆర్ తో పాటు హరిబాబు పేర్లు ఉన్నప్పటికీ, ఇలాగైతే నీకు న్యాయం జరగదు అంటూ కావాలని ఆ ఫిర్యాదు పక్కన పెట్టించి మరో ఫిర్యాదు పై తనతో పోలీసులు సంతకం చేయించారని ఆరోపించారు, తన భర్త ఏదో రెండు గుంటల భూమి సమస్యతో హత్య చేయబడినట్లు పోలీసులు కట్టుకథలు చెబుతున్నారని వీటన్నిటి వెనుక టిఆర్ఎస్ నేతల పెద్దల హస్తం ఉందని అన్నారు. కొత్త హరిబాబు ఇప్పటికీ దొరకడం లేదంటూ పోలీసులు కాలయాపన చేయడం జరుగుతుందని అన్నారు. హత్య జరిగిన రోజు సాయంత్రం కావాలని ఈ ప్రాంతంలో విద్యుత్ కట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో అతి దారుణమైన హత్య చేయబడ్డ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నిందితులను పట్టుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ హత్యపై ప్రత్యేక దృష్టిసారించి సి బి సి ఐ డి కె విచారణ జరిపించి రాజలింగ మూర్తి ఆత్మకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సరళ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**విచారణ ముందు రోజు హత్య చేయడం అనుమానాలకు తావు.**

కాలేశ్వరం ప్రాజెక్టు కుంగుబాటుపై కోర్టు కేసు వేసిన నేపథ్యంలో విచారణ ముందు రోజు రాజలింగమూర్తి దారుణంగా హత్య చేయడం అనుమానాలకు తావిస్తుందని మానవ హక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి నారాయణరావు పేర్కొన్నారు. భూపాలపల్లి లో ఇంత పెద్ద హత్య జరిగిన సందర్భంలో హత్య ప్రాంతంలోనే పోలీసులు పంచ నామా నిర్వహించి అన్ని కోణాలలో దర్యాప్తు చేయాల్సి ఉంటుంది. అలా కాకుండా పోలీసులు హుటాహుటిన శవాన్ని తరలించి బాధితుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు పక్కనపెట్టి వేరే ఫిర్యాదు రాసి అందులో కొంతమంది పేర్లను తప్పించడం వెనుక ఆంతర్యం ఉందని అన్నారు. రాజలింగమూర్తిని హత్య చేయడం దుర్మార్గమైన చర్యఅన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి బాధితులకు కఠిన శిక్ష పడేలా మానవ హక్కుల సంఘం నుండి పాటుపడతామని అన్నారు. ఈ కేసు పై అటు పోలీసులతో కూడా అన్ని కోణాలుగా వివరాలు సేకరిస్తామని అన్నారు. మృతుడి కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలుస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల ఉమ్మడి జిల్లా నాయకులు పాణి అడ్వకేట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌ఓబి బ్రిడ్జి పనులు పరిశీలించిన పశ్చిమ ఎమ్మెల్యే

**- నిర్మాణ పనుల ఆలస్యానికి మెటీరియల్ కొరత - పనుల ఆలస్యాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా - ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అనేక సౌకర్యాలు**







**కాజీపేట/ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త):** కాజీపేట ఆర్‌ఓబి పనులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. పనులలో జరుగుతున్న జాప్యానికి గల కారణాలు తెలుసుకున్నారు. ఛత్తీస్గఢ్ నుంచి రావాల్సిన మెటీరియల్ ఆలస్యం కావడంతో ఆలస్యం జరుగుతోందని కాంట్రాక్టర్ తెలుపగా బ్రిడ్జి పనుల వద్ద నుంచి నేరుగా వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసి, బ్రిడ్జి నిర్మాణ పనులను వివరించి, వేగవంతం చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ముఖ్యమంత్రి సహకారంతో కాజీపేట బ్రిడ్జి త్వరలోనే అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కాజీపేట బస్ స్టేషన్ ఏర్పాటుకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశామని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ నుంచి అనుమతులు రాగానే పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. గతంలో కాజీపేట బ్రిడ్జి పనులు ఏ దశలో ఉన్నాయో, ఇప్పుడు ఏ దశకు చేరుకుందో ప్రజలు గుర్తించాలని కోరారు. ముఖ్యంగా పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సహకారంతో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని అభిప్రాయం వెల్లడించారు. గడిచిన ఏడాదికాలంగా నియోజకవర్గంలో ఎటువంటి భూ కబ్జాలు లేవు, అల్లర్లు తావులేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి కార్యచరణ కొనసాగిస్తున్న క్రమంలో ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలో ఉన్నాయని తెలిపారు. సొంత పార్టీలో ఉంటూ పార్టీ ప్రతిష్టకు వ్యతిరేకంగా చేస్తున్న వారిని ఉపేక్షించేది లేదన్నారు. పార్టీకి నష్టం వాటిల్లే పరిస్థితి వస్తే జిల్లా అధ్యక్షులుగా సస్పెండ్ చేస్తానని కొందరి ప్రవర్తనకి రుజువుగా హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు అభివృద్ధికి సహకరించాల్సిన బాధ్యత మరిచిపోయి అటు ప్రభుత్వం, ఇటు పార్టీపై విమర్శలు చేయడం సరికాదన్నారు.

### ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు

మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో వరంగల్ జిల్లా ప్రజల తరపున ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రులకు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లా ప్రజల చిరకాల స్వప్నం నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంటారని కొనియాడారు. వరంగల్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందంటే వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృషి పట్టుదలకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల పక్షాన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. అతి తక్కువ సమయంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రజలంతా మరొ కొత్త వరంగల్ నగరాన్ని చూడబోతున్నట్లు తెలిపారు. కేవలం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని గమనించిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విజయం సాధించిందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని పల్లె దవాఖానాలు

**-పట్టించుకోని పాలకులు -ఇబ్బందుల్లో ప్రజలు**



భూపాలపల్లి జిల్లా/ఫిబ్రవరి28(జర్నలిస్ట్ వార్త): నిర్మాణాలు పూర్తయిన ప్రారంభానికి నోచుకోలేని పల్లె దవాఖానాలు పట్టించుకొనే నాధుడే కరువైనడు. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో ప్రభుత్వం మంజూరు చేసిన పల్లె దావఖానాలు పనిచేయడం లేదని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. శుక్రవారం నిర్మాణం పూర్తయిన ప్రారంభానికి నోచుకోని పల్లె దావఖాన భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించడం కోసం పల్లె దావఖానాలుకు సుమారు 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. టేకుమట్లమండల కేంద్రం, గరిమిల్లపల్లి , వెలిశాల గ్రామాల్లో భవన పనులు పూర్తయిన నేటికీ ప్రారంభించకపోవడం దారుణమని అన్నారు. భవనం లేక రోగుల అనేక ఇబ్బందులు పడుతున్నారని టేకుమట్ల గ్రామపంచాయతీలోని ఒక గదిలో తాత్కాలిక సేవలు అందించడం మూలంగా సిబ్బంది కూడా అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పల్లె దావఖానాల ద్వారా సకాలంలో వైద్య సేవలు అందుతాయి అనుకున్న పేద ప్రజల ఆశలు అడియాశలు అయ్యాయని అన్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత పాలకులు పట్టించుకోవడంలేదని ఇకనైనా పాలకులు ,సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్ కు పెండింగ్ బిల్లులను చెల్లించి, పల్లె దావఖానాలను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# గాంధీభవన్ కు తరలి వెళ్లిన సత్తుపల్లి నియోజకవర్గ సోషల్ మీడియాకోఆర్డినేటర్స్



తల్లాడ/ఫిబ్రవరి28(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాల మారకు శుక్రవారం హైదరాబాద్ గాంధీభవన్ లో జరిగిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ మీటింగ్ కు సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కోఆర్డినేటర్స్ తరలి వెళ్లడం జరిగిందన్నారు. పార్టీ ఆదేశాల మేరకు సోషల్ మీడియా ద్వారా ఏ విధంగా ప్రచారం చేయాలని అంశాలపై వివరించారాని తెలిపారు. హైదరాబాద్ గాంధీభవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ కిషోర్ పోతురాజు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, పెనుబల్లి, కల్లూరు, వేంసూరు, సత్తుపల్లి కోఆర్డినేటర్స్ మురళి, కృష్ణవంశీ, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# దర్జీల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలి

**-మండల టైలర్స్ యూనియన్ అధ్యక్షులు రామవరపు వెంకటేశ్వరరావు**




కల్లూరు/ఫిబ్రవరి28(జర్నలిస్ట్ వార్త): కల్లూరు మండల కేంద్రంలో ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కల్లూరు మెయిన్ రోడ్డు నుండి మధిర రోడ్డు వరకు ర్యాలీనిర్వహించి,వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల యూనియన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి షఫీ,గౌరవ అధ్యక్షులు బైర్ల కాంతారావు మాట్లాడుతూ రెడీమేడ్ దుస్తులతో మేర కులావృతులకు గిరాకీ తగ్గిందన్నారు. టైలరింగ్ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ఎలాంటి కృషి చేయడం లేదని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బ్యాంకు రుణాలు అందిస్తే టైలరింగ్ రంగం రాబోయే రోజుల్లో కొంత మెరుగ్గా ఉంటుందని ఆశ భావం వ్యక్తం చేశారు.రెడీమేడ్ రాకతో ఉపాధి కోల్పోయిన టైలర్స్ కి ప్రభుత్వ పాఠశాలలో, హాస్పిటల్లో ఇతర ప్రభుత్వ రంగాల్లో యూనిఫామ్ వంటి పనులు టైలర్స్ కి ఇచ్చేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం టైలర్స్ కి ఉపాధి కల్పించడంలో సరైన ఆలోచన చేయాలన్నారు. టైలర్స్ కు ఉచితంగా కరెంటు ,హెల్త్ కార్డు, కుట్టు మిషన్లు అందించే వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టైలరింగ్ చాలామంది మహిళలు స్వయం ఉపాధిగా మలుచుకుంటున్నారని, టైలర్స్ కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. నివాస స్థలాలతో పాటు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. చేనేత కార్మికుల మాదిరిగానే 50 సంవత్సరాలకు లకు పింఛన్, పిల్లల చదువులకు ఫీజులు చెల్లింపులు రాయితీలు, టైలరింగ్ షాపులకు కరెంట్ చార్జీల విధింపులు, రాయితీలు కల్పించాలని, మహిళలు కూడా అన్ని రకాలుగా టైలరింగ్ లో రాణిస్తున్నారు. ప్రభుత్వం వారిని వెంటనే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ యూనియన్ అధ్యక్షులు రామవరపు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి షఫీ , గౌరవ అధ్యక్షులు బైర్ల కాంతారావు, మద్రెల శ్రీనివాసరావు, చింతపల్లి నరసింహారావు, ఎండి షాహిద్, నాజ్ షరీఫ్, మరియు గౌరవ సలహాదారు ఆవుకు వెంకట్ రెడ్డి, మండల టైలర్స్,తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సీ ఉపాధ్యాయులకు శిక్షణ






**గణపురం/ఫిబ్రవరి28(జర్నలిస్ట్ వార్త):** డిఎస్సీ కి ఎప్పికైనా ఉపాధ్యాయులకు పాఠ్యాంశాల బోధన,పాఠశాల నిర్వహణ తదితర విషయాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లుజిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాకు 2024 లో డీఎస్సీ ద్వారా ఎంపికైన 143 మంది ఉపాధ్యాయులకు చిల్పూర్ గ్రామంలో మూడు రోజులపాటు శిక్షణ తరగతులు ఇస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పాఠ్య పుస్తకాలను సంపూర్ణంగా ఉపయోగించుకునే విధానం,పాఠశాల నిర్వహణ తదితర అంశాలను నేటి నుంచి వచ్చే నెల మూడో తేదీ వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణను అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాగిత లక్ష్మణ్ విద్యార్థులను ఆకర్షించే విధంగా తరగతి గదిని ఎలా తీర్చిదిద్దాలి, విద్యా సామ ర్థ్యాలు, అభ్యసనా ఫలితాలకు సంబంధించి పిల్లలను ఎలా సన్నద్ధం చేయాలనే దానిపై శిక్షణ రిసోర్స్ పర్సన్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. . బోధన, వార్షిక ప్రణాళిక తయారీ, ఎఫ్ఏ లు, ఎస్ఏ పరీక్షల నిర్వహణ, పాఠ్య పుస్తకాల్లోని పాఠాలు బోధించే క్రమంలో యాక్టివిటీస్ రూపొందించుకునే విధానం తదితర అంశా లను, ఆన్లైన్లో ఉన్న అంశాలను ఉపయోగించుకుని విద్యార్థు లకు బోధించే మెటీరియల్ ఎలా తయారు చేసుకోవాలనే దానిపై నేర్పిస్తున్నట్లు వివరించారు. ప్రత్యక్షంగా ఎఫ్ఎల్ఎన్, లిప్తో తో పాటు పాఠశాల విద్యాశాఖ యాప్ విధి విధానాలు, యూడైస్ల ను లో వినియోగం చూపిస్తారు. టీఎల్ఎం తయారీ, మూల్యాంకణ పద్ధతులు, విద్యాశాఖ నిర్వహించే తదితర కార్యక్రమా లపై శిక్షణలో సవివరంగా శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, కమ్యూనిటీ మొబలైజ్ అధికారి సామల రమేష్, మండల విద్యాధికారి ఓరుగంటి ఉప్పలయ్య, రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కే పి ఆర్ గౌతమ్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు








సత్తుపల్లి/ఫిబ్రవరి 28(జర్నలిస్టు వార్త): సైన్స్ సత్తుపల్లి కేంద్రం లో కే.పి.ర్ గౌతమ్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం

విద్యార్థులు అత్యంత అద్భుతంగా సైన్స్ సంబంధిత ప్రాజెక్టులు రూపొందించి ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్ లు ఆకట్టుకునేలా ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఆశ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్, స్థానిక మండల విద్యాశాఖ అధికారి నక్క రాజేశ్వర్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ ని క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థుల ద్వారా వాటి యొక్క ఉపయోగం ,పని విధానం తెలుసుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఇటువంటి సైన్స్ సంబంధిత ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక,సమాజానికి అవసరమయ్యే కొత్తతరం ఆలోచనలు అందుతాయన్నారు. తద్వారా మానవజాతి మనుగడకు మెరుగైన, సౌకర్యవంతమైన విధానాలను కనిపెట్టవచ్చని తెలిపారు.ఎందరో శాస్త్రవేత్తల కృషి ఫలితంగా నేడు అనేక రంగాలలో మనం అత్యంత సౌకర్యవంతమైన సేవలను పొందుతున్నామని తెలిపారు.సుమారు 850 రకాల ప్రాజెక్ట్స్ తయారు చేసినటువంటి విద్యార్థులను దానికి సహకరించిన వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అభినందిచారు.ఈ సైన్స్ ఫెయిర్ లో ప్రముఖంగా అంతరిక్ష నమూనా ,భవిష్యత్తు రాకెట్ ప్రయోగాలు, సోలార్ ద్వారా పొందగలిగే సేవలు ,గ్లోబల్ వార్మింగ్ ,థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్స్ , హైడ్రోజన్ ద్వారా నడిచే యంత్రాలు , రోబోట్స్ ఇలా అనేక రకమైన ప్రదర్శనలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కొప్పుల ప్రసాద్ రెడ్డి,మందపాటి ప్రభాకర్ రెడ్డి ,ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం

**- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్**




తల్లాడ/ఫిబ్రవరి28(జర్నలిస్ట్ వార్త):ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ అన్నారు.శుక్రవారం తల్లాడ మండలం ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో చంద్రమౌళి పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఎంపీడీవో చంద్రమౌళి కి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కటికి కిరణ్ కుమార్ మండల కాంగ్రెస్ నాయకులు గోపయ్య గౌడ్, జోసెఫ్ గుజ్జర్లపూడి చింటూ పొన్నం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు




కల్లూరు/ఫిబ్రవరి28(జర్నలిస్ట్ వార్త):
కల్లూరు లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా శుక్రవారం సర్ సివి రామన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల సైన్స్ నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ,ప్రధానోపాధ్యాయులు జ్యోతి కార్మల్ సిస్టర్, నిర్మల జ్యోతి,సంధ్య,నిరజా,రామ్ ప్రసాద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలి

## -కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్




**గణపురం/ఫిబ్రవరి28(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని ఎంజీఎం హై స్కూల్ కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ అన్నారు. శుక్రవారం సైన్స్ దినోత్సవం సందర్భంగా గణపురం మండల కేంద్రంలోని ఎంజీఎం హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు వైభావంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ భారతదేశ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సి. వి. రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ రోజు ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలుగా నిర్వహించుకొంటారని తెలిపారు.అనంతరం పాఠశాల యాజమాన్యం విద్యార్థిని ,విద్యార్థులచేత సైన్స్ ఫెయిర్ నిర్వహించింది. నేటి ప్రస్తుత పరిస్థితుల్లో మనిషికి, సైన్స్ కు అవినాభావ సంబంధం ఉందని ప్రతి విద్యార్థి శాస్త్ర సాంకేతిక విషయాలపట్ల సద్భావన కలిగి ఉండి సమాజానికి ఉపయోగపడే సమస్యల సాధనను సైన్స్ పరిజ్ఞానంతో ఆవిష్కరించి కొత్త ఒరవడిని సృష్టించలన్నారు.గొప్ప శాస్త్రవేత్తలు కావాలని భారత దేశ ఔన్నత్యాన్ని నలుమూలలా తెలియజేయాలని అందుకు పాఠశాల నుండే బీజం పడాలని సూచించారు.సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని ఉన్నత విలువలు పెంపొందించుకోవాలని తెలిపారు.ఇదివరకు రాష్ట్రస్థాయిలో ఎంపికైన ఎగ్జిబిట్ తో సహా నూతన వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్లు, సైన్స్ నాటికలు, సైన్స్ సంతలు ,వివిధ రకాల నృత్య ప్రదర్శనలు నిర్వహించి ఆధ్యంతం పాఠశాల ఆవరణలో సర్వాంగ సుందరంగా సైన్స్ విశిష్టతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి , గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ప్రిన్సిపల్ మధుకర్,, సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు చిర్ర యాకేష్, రజని ,కావ్య, శ్రీవిద్య మరియు ఇతర ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పనిబత్తిడితో మనస్తాపంతో ఆర్‌టీసీ కండక్టర్ ఆత్మహత్య

యాచారం,ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త ):పని ఒత్తిడి కారణంగా మనస్థాపానికి గురై ఓ ఆర్టీసీ కండక్టర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది.సీఐ నందీశ్వర్ రెడ్డి, స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. యాచారం మండల పరిధిలోని గాండ్లగూడ గ్రామానికి చెందిన కోరే అంజయ్య (40) ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గత కొంతకాలంగా ఒత్తిడికి గురవుతున్నాడు. దీంతో ఆయన 15 రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మామూలు స్థితికి చేరుకున్నారు. అయితే గురువారం సాయంత్రం మళ్లీ పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. దీంతో అతడిని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆర్టీసీ అధికారుల ఒత్తిడితోనే అంజయ్య పలుమార్లు మానసికంగా ఇబ్బందులకు గురైనట్లు స్థానికులు పేర్కొంటున్నారు. కేసు దర్యాప్తు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఐజేయు లక్ష్యం

## -రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె .రాంనారాయణ




ఖమ్మం/ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త ):
జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఐజేయు లక్ష్యం మని ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ అన్నారు.శుక్రవారం టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు సామినేని మురారి ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు మైస పాపారావు, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర కమిటీ అధ్యక్షుడు మైస పాపారావు అధ్యక్షతన జరిగిన సభలో రామ్ నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆరు దశాబ్దాలకు పైబడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ ఐజేయు అనుబంధంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులతో పాటు ఇండ్ల స్థలాలు సాధించిన ఘనత యూనియన్ కు ఉందని ప్రస్తావించారు. రెండు దశాబ్దాలుగా ఖమ్మం నగరంలో, జిల్లాలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం కావడం లేదని, సమస్య పరిష్కారం కోసం యూనియన్ చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులు విలువలతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలని పిలుపునిచ్చారు. యూనియన్ కు జర్నలిస్టుల సంఖ్య ముఖ్యం కాదని, నాణ్యమైన , విలువలు కలిగిన జర్నలిస్టులు యూనియన్ కు అవసరం అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, రాష్ట్రంలో పెద్ద ఎత్తున యూనియన్ కు సభ్యత్వం ఉందని పేర్కొన్నారు. పోరాటాలు, ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం జరుగుతుందని, ఆ రీతిలో జిల్లా, నగర కమిటీలు దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ఖమ్మం నగర కమిటీ బాధ్యులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలో సభ్యత్వ నమోదు విజయవంతంగా పూర్తిచేయాలని రామ్ నారాయణ స్పష్టం చేశారు.

### ఒకేరోజు వందమందికి పైగా జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు :

టి యు డబ్ల్యూ జే (ఐజేయూ) సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, బ్యూరోలు , స్టాఫ్ రిపోర్టర్లు, ఫోటో వీడియో జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు, డెస్క్ ఇన్చార్జులు, ఇతర మీడియా విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని యూనియన్ సభ్యత్వాన్ని అందుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే . రామ్ నారాయణ చేతుల మీదుగా అందరికీ సభ్యత్వాలు అందజేశారు. వేడుకగా జరిగిన ఈ కార్యక్రమంలో ఒకే రోజు వంద మందికి పైగా జర్నలిస్టులు సభ్యత్వాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, సామినేని మురారి, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మొయినిద్దీన్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, ఎన్టీవీ బ్యూరో భూపాల్, విజయ క్రాంతి బ్యూరో శ్రీనివాస్, నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా వీడియో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, జిల్లా ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు కమటం శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, సత్యనారాయణ, మేడి రమేష్, జనార్ధనా చారి, ఏలూరు వేణుగోపాలరావు, శీలం శ్రీనివాస్, కళ్యాణ్ చక్రవర్తి, రాయల బసవేశ్వర రావు, పోటు శ్రీనివాస్, ఆంధ్రప్రభ ఎడిషన్ ఇంచార్జ్ పసునూరి శ్రీనివాసరావు, డెస్క్ జర్నలిస్టులు కొమ్మినేని ప్రసాదరావు, జీ .నారాయణరావు, సందీప్ కుమార్, అచ్చిరెడ్డి, రాయల నవీన్, పాపినేని చంద్రశేఖర్, రాంబాబు, జి.నాగేశ్వరరావు, బుర్రి శ్రీనివాసరావు తదితర జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

## - ఎంజేపిఆర్ అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ




హైదరాబాద్/ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త):
జర్నలిస్ట్ లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ కోఠిలోని బీసీ సాధికారిత భవన్లో జరిగిన జర్నలిస్టుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సంఘాల జాయింట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద మహాధర్నాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇంటి స్థలాలు, జరుగుతున్న దాడులు, హత్యలు ఇలా అనేక సమస్యలు జర్నలిస్టులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మార్చి 16న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ పిలుపునిచ్చారు.


### జర్నలిస్ట్ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందని జర్నలిస్టుల సంఘాలు భావిస్తున్నాయి. చిన్న పత్రికలు, వార, మాస, పక్ష పత్రికల కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి ఆర్థిక అభివృద్ధి కోసం చర్యలను, రూట్ మ్యాప్ ను ప్రకటించకపోవడం విచారించదగ్గ విషయమన్నారు . ఈ సమావేశంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లా సంతోష్, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు తక్కల్లపల్లి రాజేందర్, కోళ్ల శివ, కాటేపాగ హుస్సేన్, మైలారపు ప్రేమ్, బొల్లెపాక రాజేష్, అంకగళ్ల కరుణాకర్, సుక్క అశోక్, సుంచు లింగయ్య, కడియం నాగయ్య, పెద్దింటి శ్రీనివాస్, మంచాల అనిల్, స్వామి, శివ, నరసింహ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## - రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

- ప్రశ్నాపత్రాల తరలింపు పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాలి
- పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదు
- మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్ చేసుకుంటే రుసుములో 25 శాతం రాయితీ
- సబ్ రిజిస్టర్ లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి
- ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్






**హనుమకొండ/ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త):ం**
ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ మార్చ్ 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్నపత్రాలు జిల్లాకు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో నుంచి పోలీస్ స్టేషన్లకు చేరుతాయని అన్నారు. ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసు బందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలు జిల్లాలో జరిగాయి, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలని, సందే పంపు లోపల జిరాక్స్ షాపులను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసి లోపలికి అనుమతించాలని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకుని రావడానికి వీలు లేదని సిఎస్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన త్రాగు నీరు, విద్యుత్ సరఫరా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టిసి బస్సులు నడపాలని అన్నారు.

**కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగింది**

ఎల్.ఆర్.ఎస్ - 2020 క్రింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధికరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుము లో 25 శాతం మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10 శాతం ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి గోపాల్, ఆర్డీవో రాథోడ్ రమేష్ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు కుంగుబాటుపై కేసు పెట్టిన మృతుడు

## - విచారణకు ముందు రోజే దారుణ హత్య -పిటిషన్ మార్పించి వేరేలా రాయించిన పోలీసులు

**- తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని**
**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్న బాధితురాలు**



- అసలు దోషులను ఇప్పటివరకు ఆధీనంలోకి తీసుకోనే లేదు
- హత్య జరిగిన వెంటనే మృతున్ని హాస్పిటల్ పోలీసులు ఎలా తరలించారు?
- హత్యకు ముందు రోజే ఫోన్ చేసి పోలీస్ స్టేషన్ ఎందుకు పిలిపించారు?
- హత్య జరిగిన రోజు సాయంత్రం ఆ ప్రాంతంలో కరెంటు ఎందుకు తొలగించారు?
- జరిగిన హత్య వెనకాల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి
- జరిగిన హత్య కేసులో సమగ్ర విచారణ చేపట్టాలి
- దోషులు, సహకరించిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి

భూపాలపల్లి/ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త): నాగవల్లి రాజలింగమూర్తి హత్య కేసు రోజుకో మలుపు తిరుగుతుంది. మృతుని భార్య నాగవల్లి సరళ తన భర్తను ఉద్దేశపూర్వకంగానే హత్య చేశారని ఆమె ఆరోపిస్తోంది. శుక్రవారం ఆమె కుటుంబ సభ్యులను మానవ హక్కుల సంఘం రాష్ట్ర కన్వీనర్ నారాయణరావు బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా ఆమె భర్త హత్యకేసు కావాలనే తప్పుదోవ పట్టిస్తున్నారని మానవ హక్కుల సంఘానికి మృతుని భార్య నాగవల్లి సరళ తెలిపింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుటుంబానికి న్యాయం చేయాలని మానవ హక్కుల సంఘం సమక్షంలోనే ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం మానవ హక్కుల సంఘం వారు హత్య జరిగిన వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సరళ మాట్లాడుతూ తన భర్త రాజలింగమూర్తి ప్రభుత్వ ప్రైవేటు భూముల కాపాడేందుకు ఎంతో కష్టపడ్డాడు. గత ఏడాది కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై కోర్టులో కేసు వేయడం జరిగిందని తెలిపారు. అప్పటి నుండి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర జ్యోతి వెంకటరమణారెడ్డి దంపతులు, మాజీ కౌన్సిలర్ కొత్త హరిబాబు కుట్ర పెట్టుకున్నారని ఆరోపించారు. ఈ క్రమంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు కేసు విచారణకు వచ్చే ముందురోజే మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, గండ్ర వెంకటరమణ దంపతులు పక్కాప్లాన్, పథకం ప్రకారమే హత్య చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య జరిగే ముందు రోజు భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు కావాలని ఫోన్ చేసి పోలీస్ స్టేషన్ పిలిపించి మాట్లాడడం జరిగిందని తెలిపారు. ఈ హత్య కేసులో భూపాలపల్లి పోలీసుల పాత్ర కూడా ఉందని అనుమానిస్తున్నారు. హత్య జరిగిన రోజు మెయిన్ రోడ్డుకు అతి దగ్గర సమీపంలో అతి దారుణంగా హత్య జరిగిన వెంటనే పోలీసులు మృతుని వంద పడకల ఆసుపత్రికి హుటాహుటిన తరలించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తాను హత్య కేసులో చేర్చిన మాజీ ఎమ్మెల్యే దంపతులు, హరీష్ రావు, కేటీఆర్, హరిబాబు పేర్లు ఉన్నప్పటికీ, ఇలాగైతే మీకు న్యాయం జరగదు అంటూ కావాలని ఆ ఫిర్యాదు పక్కన పెట్టించి, మరో ఫిర్యాదుపై తనతో పోలీసులు సంతకం చేయించారని మానవహక్కుల సంఘం వారి ఎదుట ఆరోపించారు. తన భర్త ఏదో రెండు గుంటల భూమి సమస్యతో హత్య చేయబడినట్లు పోలీసులు కట్టుకథలు అల్లినారని ఆరోపించారు. వీటన్నిటి వెనుక టిఆర్ఎస్ నేతల పెద్దల హస్తం ఉందని అభిప్రాయపడ్డారు. కొత్త హరిబాబు ఇప్పటికీ దొరకడం లేదంటూ పోలీసులు కాలయాపన చేయడం వెనకాల రాజకీయ కుట్ర ఉందని వారు భావిస్తున్నారు. హత్య జరిగిన రోజు సాయంత్రం కావాలని ఈ ప్రాంతంలో విద్యుత్ తొలగించారు. అంటే ఈ హత్యకేసులో విద్యుత్ వారి ప్రోత్సాహం ఉన్నట్లు వారు అనుమానిస్తున్నారు. జిల్లా కేంద్రంలో అతి దారుణంగా హత్య చేయబడ్డ ఇప్పటి వరకు నిందితులను పట్టుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ హత్యపై ప్రత్యేక దృష్టిసారించి, సిబిసిఐడితో విచారణ జరిపించి రాజలింగమూర్తి హత్యకేసులో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సరళ విజ్ఞప్తి చేశారు.



మృతుడు నాగవల్లి రాజలింగమూర్తి

### అనుమానించడానికి ప్రధాన కారణం

కాళేశ్వరం ప్రాజెక్టు కుంగుబాటుపై కోర్టులో కేసు వేసిన రాజలింగమూర్తి విచారణకు ముందు రోజే దారుణంగా హత్య చేయబడ్డారు. అందువల్లే ఈ హత్య పలు అనుమానాలకు దారితీస్తుందని మానవ హక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి నారాయణరావు పేర్కొన్నారు. భూపాలపల్లిలో ఇంత పెద్ద హత్య జరిగిన సందర్భంలో హత్య ప్రాంతంలోనే పోలీసులు పంచ నామా నిర్వహించి, అన్ని కోణాలలో దర్యాప్తు చేయాల్సి ఉంటుంది. అలా కాకుండా పోలీసులు హుటాహుటిన శవాన్ని తరలించి, బాధితుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు పక్కనపెట్టి, వేరే ఫిర్యాదు రాయించి, అందులో కొంతమంది పేర్లను తప్పించడం వెనుక ఆంతర్యం ఉందని వారు భావిస్తున్నారు. రాజలింగమూర్తిని హత్య చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి, హత్యలో భాగస్వామ్యం కలిగిన ప్రతీ ఒక్కరికీ చట్ట పరమైన కఠిన శిక్షలు పడేలా మానవ హక్కుల సంఘం నుండి పాటు పడతామని అన్నారు. ఈ కేసుపై పోలీసుల సహకారంతో అన్ని కోణాలుగా వివరాలు సేకరిస్తామని అన్నారు. మృతుడి కుటుంబానికి ఎల్లవేళలా వారి సంఘం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల ఉమ్మడి జిల్లా నాయకులు పాణి, లాయర్లు తదితరులు పాల్గొన్నారు.

# మ్యూజియంలా తయారైన ప్రభుత్వ పాఠశాల

## - కళా నైపుణ్యతను ప్రదర్శించిన ప్రైమరీ విద్యార్థులు - ప్రైమరీ స్థాయిలోనే ఊహించని సామర్థ్యం - ఘనంగా సైన్స్ దినోత్సవం
























**వర్ధన్నపేట/ఫిబ్రవరి 28(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల సైన్స్ దినోత్సవం సందర్భంగా మ్యూజియంలో తయారైంది. విద్యార్థులు వారి స్థాయికి మించిన సామర్థ్యం ప్రదర్శించారు. ఊహించని రీతిలో సైన్స్ డే సందర్భంగా విద్యార్థులంతా సైంటిస్టులుగా అవతారమెత్తారు. ఒక్కొక్కరు ఒక్కొక్క రకమైన ప్రయోగాలను చేసి పాఠశాలలో ప్రదర్శించారు. చూడడానికి ఇది పాఠశాల లేక మ్యూజియమా? అన్న చందంగా వారి ప్రయోగాలు కనువింపు కలిగించాయి. చూస్తుంటే ప్రైవేట్ బడులు మూసి వేసుకోవడానికి ఎక్కువ సమయం ఏమి పట్టేలా లేదు. విద్యార్థుల సామర్థ్యం, కళా నైపుణ్యతను ఉపాధ్యాయులు వెలికితీస్తున్నారు. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాలుగా పోటీలు పెట్టగా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. హైస్కూల్ లో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తే, గ్రూపుల వారీగా విద్యార్థులు తమ తెలివితేటలు ప్రదర్శించి, పాఠశాలలో ప్రవేశపెట్టిన ప్రైజేస్ గెలుచుకున్నారు. ఇకపోతే ప్రైమరీ పాఠశాల విషయానికి వస్తే ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వ పాఠశాలను దీటుగా తయారయ్యాయని అనిపించేలా విద్యార్థులు ప్రయోగాత్మక ప్రదర్శనను ప్రవేశపెట్టారు. 1 నుంచి 5వ, తరగతి విద్యార్థులు ప్రదర్శింపజేసిన ప్రయోగాలను గమనించిన ఉపాధ్యాయులు ప్రైమరీ స్థాయిలో విద్యార్థులు ఇంత చిన్న వయసులోనే ఇలాంటి ప్రయోగాలు చేయగలరా అంటూ హవాకయ్యారు. వాళ్ల వయసుకు మించిన తెలివితేటలు ప్రదర్శింప చేశారనే సంతోషం వ్యక్తపరిచారు. ఒక్కొక్కరు వివిధ రకాలుగా ప్రయోగాత్మకమైన ప్రయోగాలను చేసి, పాఠశాలలో ప్రవేశపెట్టగా పాఠశాల మొత్తం ఓ మ్యూజియం వలె తయారయింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం శ్రీ ఎంపికలో ఇల్లంద గ్రామ ప్రైమరీ పాఠశాల ఎంపిక కావడం విద్యార్థులకు ఓ శుభ పరిమాణం. విద్యార్థులు చదువులో ఉత్తీర్ణతను ప్రదర్శించి అధిక మార్పులను సాధిస్తున్నారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ వైభవాన్ని తీసుకు వస్తున్నట్లు అనిపిస్తోంది. ఆటపాటల్లో, తెలివితేటల్లో, విద్యాబుద్ధిలో, వివిధ రకాలుగా ప్రదర్శనలు చేస్తూ ప్రతిభను చూపెడుతున్నారు. ఈ లెక్కన చూస్తే ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారవుతున్నాయి. ఈ సందర్భంగా నైనా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా, అధిక ఫీజులు చెల్లించాల్సిన దౌర్భాగ్యం లేకుండా, ఆర్థికంగా నష్టపోయి అప్పుల పాలు కాకుండా సరైన ఆలోచన తీసుకోవాల్సిన సమయం వచ్చింది. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారు. ఆటపాటల ద్వారా కళా నైపుణ్యతను వెలికి తీస్తున్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నాణ్యమైన విద్య తమ పిల్లలకు అందించే విధంగా తల్లిదండ్రులు ఆసక్తి చూపించాలి. ప్రభుత్వ బడుల వైపు దృష్టిసారించి విద్యార్థులను సర్కార్ బడులలోనే చదివించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఉపాధ్యాయ బాధ్యతలకు న్యాయం చేస్తూ, విద్యార్థులను ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దడానికి, వారి ఉజ్జల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి అనుభవం కలిగిన ఉపాధ్యాయులంతా ప్రభుత్వ పాఠశాలలో సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు. ఇప్పటికైనా ఇలాంటి మంచి అవకాశం వచ్చిన సందర్భాన్ని ఉపయోగించుకుని, ఆర్థిక భారాన్ని వదిలిపెట్టి ఉచిత నాణ్యమైన విద్యను తమ పిల్లలకు అందించే విధంగా ఆసక్తి చూపించాలని కోరుతున్నారు.